www.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 26
సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 30 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రూ. 12,000 కోట్లతో ఐపీఓకు వస్తున్న ఫోన్‌పే

ప్రముఖ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్‌పే త్వరలో భారీ ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్లలోకి అడుగుపె ట్టనుంది. మదుపర్ల నుంచి రూ. 12,000 కోట్లను సేకరించే లక్ష్యంతో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ఫోన్‌పే డ్రాఫ్ట్ పేపర్లు అందజేసినట్టు తెలుస్తోంది. భారతీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయ్యేందుకు ప్రీ-ఫైలింగ్ మార్గంలో ఐపీఓ కోసం దాఖలు చేసినట్టు సమాచారం. ఆఫర్ ఫర్ సేల్ విధానంలోనే నిధుల సమీకరణ చేపట్టనుంది. ఐపీఓ పరిమాణంపై కంపెనీ పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వనప్పటికీ, దాదాపు రూ. 11,000 నుంచి రూ. 12,000 కోట్ల వరకు సేకరించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ఈ ఆఫర్ ఫర్ సేల్‌లో కంపెనీలో వాటాదారులుగా ఉన్న వాల్‌మార్ట్, మైక్రోసాఫ్ట్, టైగర్ గ్లోబల్ పాల్గొంటాయి

# బై ఎలక్షన్స్ లేనట్టే



- భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అనేది జరగనేలేదు
- కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు పరిగణించడానికి లేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెబుతున్నారు.
- అయినా సరే.. స్పీకరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉన్నదని రేవంత్ అంటున్నారు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక క్లారిటీ ఇచ్చేశారు. భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అనేది జరగనేలేదని.. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు పరిగణించడానికి లేదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చెబుతున్నారు. అయినా సరే.. స్పీకరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉన్నదని రేవంత్ అంటున్నారు. ఒకసారి రేవంత్ రెడ్డి.. 'కండువాలు కప్పడం పార్టీ మారినట్టు కాదు' అనే మాటలద్వారా సంకేతాలు స్పష్టంగా ఇచ్చిన తర్వాత.. ఆయన పార్టీకే చెందిన స్పీకరు భిన్నమైన నిర్ణయం తీసుకుంటారని అనుకోవడం భ్రమ.భారత రాష్ట్ర సమితి నాయకులు చెబుతున్నది ఒక్కటే. 'వారు పార్టీ మారారు' అనే సంగతి అందరికీ తెలుసు.. కండువాలు కప్పడం కూడా పార్టీ మారడం కాదు- అంటే జనం నవ్వుతున్నారు- అని వాళ్లు వాదిస్తున్నారు. వాళ్లు పార్టీ మారడం నిజమే కావచ్చు, తాము పార్టీ మారలేదని రేవంత్ రెడ్డి కప్పినవి కాంగ్రెస్ కండువాలు కాదు జాతీయ జెండా రంగులున్న - మిగతా3లో



## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం

- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ
- 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది
- దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుంది
- 2020 నాటికి 10శాతం ఇథనాల్ ... బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం
- తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించాం

## కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. కవిత పంచాయతీ వేరే అంశం

- 'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం
- గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది
- సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం
- జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం
- సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



ఢిల్లీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. సర్వేలో ఎవరు ముందుంటే వారికే సీటు అని క్లారిటీ ఇచ్చారు. కల్వకుంట్ల కవితది ఆస్తుల పంచాయతీ.. ఆమెకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'తెలంగాణలో ఏడాది కాలం లో ఎంతో పని చేశాం. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం. నియోజకవర్గంలో సర్వేలు జరుగుతున్నాయి. సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది. అక్టోబర్ నాలుగో తేదీన 22 మంది - మిగతా3లో



## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి

- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చింది
- దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- ఆర్‌ఆర్‌ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం
- హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఢిల్లీ

హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 4 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో - మిగతా3లో

# భారీ వర్షాలున్నాయి.. అప్రమత్తంగా ఉండండి

- మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముంది
- అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలి
- రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలి



హైదరాబాద్

తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు - మిగతా3లో



## ఆ మూడు రాష్ట్రాలపై బీజేపీ నజర్..

- నూతన నియామకాలతో ఎన్నికల వ్యూహం
- భాజపా ఇన్‌ఛార్జిల నియామకం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలు



## వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

- అక్టోబర్ 15న దూసుకెళ్లనున్న లగ్జరీ రైలు..!
- దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి.
- ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది
- స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయి



## దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

- పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది
- వారు దేశ ప్రజలను దోచుకున్నారు
- నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది
- మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది
- దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం
- ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్‌టీ సంస్కరణలు అమలయ్యాయి

# గజ్వేల్ లో యూత్ జోన్ మెన్స్ ఫ్యాషన్ వేర్ ని ప్రారంభించిన సినీ యాక్టర్ సోహెల్ రయాన్..





**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలోని యూత్ జోన్ ఏడవ వార్షికోత్సవ వేడుకలకు సినీ యాక్టర్ సోహెల్ రయాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని యూత్ జోన్ మెన్స్ ఫ్యాషన్ వేర్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ యాక్టర్ సోహెల్ రయాన్ మాట్లాడుతూ యూత్ జోన్ ప్రొప్రైటర్లు డప్పు చప్పులతో, టపాకాయలు పేల్చి నన్ను రిసీవ్ చేసుకోవడం చాలా థ్రిల్ గా అనిపించిందని అన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలు నన్ను ఎంతో ఎంకరేజ్ చేస్తుంటారని, నా సినిమాలు ఎప్పుడు రిలీజ్ అయిన గజ్వేల్ లో బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేస్తూ ఉంటారని అన్నారు. యూత్ జోన్ ఏడవ సంవత్సర వేడుకలకు హాజరు కావడం, యూత్ జోన్ మరొక బ్రాంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా యూత్ జోన్ ప్రొప్రైటర్లకు షాదుల్ షేక్, షేక్ యూనుస్, షేక్ రఫీ లకు శుభాకాంక్షలు తెలిపారు. యూత్ జోన్లో బట్టలు చాలా క్వాలిటీ గా ఉంటాయని సరసమైన ధరలకు లభిస్తున్నాయని నేను ఇక్కడే తీసుకున్న బట్టలను సినీ షూటింగ్లలో వేసుకుంటానని బట్టలు చాలా ఫ్యాషన్ గా ఉంటాయని అన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలు యూత్ జోన్ షాప్ ని సందర్శించి బట్టలు తీసుకోవాలని కోరారు. యూత్ జోన్ ప్రొప్రైటర్లు సినీ హీరో సోహెల్ రయాన్ ని శాలువాతో ఘనంగా సత్కరించి మేమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రాచకొండ, నజీమ్, షోయబ్, ప్రశాంత్, శ్రీకాంత్, నరేష్, అలీమ్, జహంగీర్, ముస్తఫా, అతిక్, రాయల్ ఫ్రెండ్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్ తోనే హుజూరాబాద్ అభివృద్ధి సాధ్యం..

- పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి.
- నిధులు మంజూరు చేపించిన ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపి,పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.
- హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్లు కేటాయింపు.
- హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా,జమ్మికుంట గాంధీ చౌక్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా:** హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని,అందులో భాగంగా హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో,జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబు, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నగరాలకు ధీటుగా మున్సిపాలిటీ లను తీర్చిదిద్దుతున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ విధానమని, ఉప ఎన్నిక తర్వాత నిధులు మంజూరు కానీ హుజూరాబాద్ కు ప్రణవ్ నాయకత్వంలో నిధులు మంజూరు కావడం హర్షణీయమని ,3ఏళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేదని ఇప్పుడు తీసుకొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని,అంతలా నిధులు తీసుకొచ్చే విషయం ఉంటే ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ ద్వారాఎన్నికల సమయంలో నియోజకవర్గానికి తీసుకొస్తా అన్న వెయ్యి కోట్లు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్, జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్ళు,బ్లాక్ కాంగ్రెస్, యూత్, యువజన కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు, బీసీ,ఎస్సీ సెల్ ,సేవాదళ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు 30 కోట్ల రూపాయల నిధులు విడుదల పట్ల జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు హర్షం వ్యక్తం

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మరియు హుజురాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్ల రూపాయల నిధుల విడుదల పట్ల జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు గురువారం ఒక ప్రకటనలో హర్షం చేశారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో పోటీ చేసి ఓటమిపాలైనప్పటికీ అధైర్య పడకుండా నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పనులకు ఎన్ని కోట్ల రూపాయలు నిధులు అవసరము నిరంతరం ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లకు ప్రతిపాదనలు పంపించినారు హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ఒడితల ప్రణవ్ బాబు విశేష కృషి ఫలితంగానే జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి పనుల కోసం 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగింది నిధుల విడుదల కోసం కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి.

**సామాన్యుడి అస్త్రం కోనసీమ జిల్లా :** మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మండపేట పురపాలక సంఘ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. మండపేట 23,24వార్డులు మండపేట స్థానిక టౌన్ హాల్ లో స్వస్థనారీ స్వశక్త్ నారీ అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ భవాని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళ పాత్ర చాలా ముఖ్యమైనది అన్నారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకోవాలన్నారు. దానివల్ల ఏదైనా ప్రమాదకరమైన ప్రాబ్లమ్స్ ఉంటే ముందుగానే వైద్యం చేసుకుని ఆరోగ్యంగా ఉండొచ్చని రాణి తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం దీర్ఘకాలిక రోగులకు టీబీ, హెచ్ఐవి రోగులకు మందులు ఉచితంగా ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో పోసుకోవాలని కోరారు. అంగన్ వాడీ లద్వారా బలమైన పౌష్టికాహారం ఇస్తున్నారని పేర్కొన్నారు. తల్లిబిడ్డలకు వాక్సిన్ వేస్తున్నారని చెప్పారు. ఆబా కార్డులు చేయించుకోవాలని కోరారు. రూ 5 లక్షలవరకు ఉచిత భీమావైద్యం పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు టిడిపి ఇంచార్జ్ బొడ్డు రామకృష్ణ, వైసిపి నాయకులు ముక్కా దాలయ్య,జొన్నపల్లి సత్తి బాబు, టిడిపి నాయకులు కాళ్ల ఆనంద్ ఆశావర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :**హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు యండి జానీ అన్నారు. జమ్మికుంటలో మీడియాతో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ “హుజురాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాడి ఇప్పటికే 30 కోట్లు తెప్పించారు. నియోజకవర్గానికి 1000 కోట్లు ఇవ్వాలంటూ అసెంబ్లీలో గళమెత్తిన నాయకుడు కూడా కౌశిక్ రెడ్డి ప్రజల సమస్యలు ఎక్కడ ఉన్నా వెంటనే పరిష్కరించే గొప్ప నాయకుడు ఆయన. నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్నారు” అని ప్రశంసించారు. ఇంకా మాట్లాడుతూ “రానున్న రోజుల్లో హుజురాబాద్ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తెప్పించేందుకు కౌశిక్ రెడ్డి కృషి చేయాలని మేమందరం కోరుకుంటున్నాం” అని యండి జానీ తెలిపారు

## జమ్మికుంట పట్టణంలోని శ్రామిక ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటీకి ప్రత్యేక అభివృద్ధి నిధులు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రామిక ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటీకి ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు అయ్యాయి. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నుంచి మొత్తం రూ.10 లక్షలు కేటాయించడం జరిగింది.సొసైటీ అధ్యక్షులు పరాంకుశం కృష్ణస్వామి మాట్లాడుతూ “మా ఆటోనగర్ సొసైటీకి నిధులు కేటాయించాలని మేము ప్రణవ్ బాబు గారిని కోరాము. వెంటనే స్పందించి కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏళ్లుగా ఎదురు చూస్తున్న కమిటీ హాలు నిర్మాణం కోరపల్లి రోడ్డునుంచి ఆటోనగర్ వరకు సీసీ రోడ్ పనులకు నిధులు మంజూరయ్యాయి. దీనికి సహకరించిన ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు” అన్నారు.మంజూరైన నిధుల్లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.7 లక్షలు, సొసైటీ కమిటీ హాల్ కోసం రూ.3 లక్షలు కేటాయించబడ్డాయి. మొత్తం రూ.10 లక్షల నిధులు ఎస్డీఎఫ్ ఫండ్ ద్వారా ఆమోదించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శేషం శ్రీనివాస్, కోశాధికారి పంతాటి రవీందర్, సీనియర్ నాయకులు వీణవంక రామలింగ చారి, రాజ కొమురయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు

## కాత్యాయని మాత రూపంలో దుర్గా మతా దర్శనం



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కొలువుదీరిన దుర్గామాత నాలుగవ రోజు కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాత్యాయనీ దేవి తేజ స్వరూపుని బుద్ధికి, జ్ఞానానికి ప్రతిక అని పండితులు చెప్తున్నారు. స్కంద పురాణం ప్రకారం కతు మహర్షి తపస్సుకు మెచ్చిన అమ్మవారు ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో చవితి రోజున కాత్యాయనీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పార్వతి దేవి, దుర్గాదేవి అపర అవతారంగా పరిగణించే కాత్యాయని అమ్మవారి ఆరాధన వల్ల ఉత్తమ సంతానం, కుటుంబ వృద్ధి, సౌభాగ్యం, సంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం ఇట్టి కార్యక్రమంలో నవదుర్గ సేవ సమితి అధ్యక్షులు వేల్పుల రుషేందర్, కోశాధికారి రంగు ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు సాయిల్ల రాకేష్, విగ్రహ దాత సాయిల్ల మహేందర్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంతలో సాగరంలా గుమ్మడి చిగుర్లు

వైభవంగా గుమ్మడి చిగుర్ల అమ్మకాలు రైతులు హర్షం

తీగల వాసనతో సందడిగా గురువారం సంతలి

గ్రామీణ ఆవాసాల నుంచి పట్టణ సంత వరకూ గుమ్మడి చిగుర్ల జాతరలి



**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా :**గురువారం కాజైన వారపు సంతలో ఈసారి గుమ్మడి చిగుర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం మొదలు పెట్టి మధ్యాహ్నం వరకూ రైతులు గుమ్మడికాయ తోటల నుంచి తెచ్చిన కొత్త చిగుర్లను పంతుల వారిలా వరుసలుగా అమర్చారు. పచ్చని తీగల మోపు, తాజా సువాసనతో సంత ప్రాంగణం కసరత్తుగా మారింది. సాధారణంగా సంతలో కూరగాయలు, పండ్లే ప్రధానంగా అమ్మకానికి వచ్చినా, ఈ వారం రైతులు గుమ్మడి చిగుర్లను పెద్ద ఎత్తున తెచ్చారు. వంటలకూ వైద్యం కీ ఉపయోగపడే ఈ చిగుర్లు కొనుగోలు దారులను ఆకర్షించాయి. ఒక్క గుత్తి 20 రూపాయల నుంచి ప్రారంభమై 40 రూపాయల దాకా ధర పలికింది. ధర కొద్దిగా ఎక్కువైనా, తాజాగా తోటల నుంచే తెచ్చారని వ్యాపారులు చెబుతున్నారు. కొంతమంది మహిళలు ముందుగానే ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం గమనార్హం. “ఇంటి వంటకు రుచి కోసం గుమ్మడి చిగురు అపూర్వమైనది” అని కొనుగోలు దారులు చెప్పారు. సంతలో కేవలం అమ్మకాలు మాత్రమే కాకుండా, గ్రామీణ వాతావరణం ఎలా పట్టణ మార్కెట్లలోనూ ప్రతిధ్వనిస్తుందో గురువారం సంత మరోసారి చూపించింది.

# గజ్వేల్ లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో వారికి బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించి అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ :- అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గారి జయంతి జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో వారిని స్మరించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు చేపట్టిన సేవా పక్షంలో భాగంగా మన నరేంద్ర మోడీ గారు మొదలుపెట్టిన స్వదేశీ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, జిల్లా బిజెపి కార్యదర్శి శశిధర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, కౌన్సిలర్లు కంటు సుభాష్ చంద్రబోస్, రామచంద్రం చారి, బిజెపి సీనియర్ నాయకులు జిల్లా రమేశ్, నాగు ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ ముదిరాజ్, బిజెపి నాయకులు కాశమైన సందీప్ కుమార్, ఐల మహేందర్, వేణుగోపాల్, కోటే స్వామి, శివలింగ బాలరాజు, మహిళా నాయకురాలు భక్తమాల, అబినాష్ చారి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బీజేపీ నేత గండ్రోతు వీరగోవిందరావు జన్మదిన వేడుకలు.

పుట్టినరోజును పురస్కరించుకుని పలు ఆలయాల్లో దేవత మూర్తులను దర్శించుకున్న వీరగోవిందరావు.
గండ్రోతుకు శుభాకాంక్షలు
తెలిపిన ఎన్డియే కూటమి నాయకులు.
ప్రజాప్రతినిధులు.యువకులు. మిత్రులు. శ్రేయోభిలాషులు



**సామాన్యుడి అస్త్రం కోనసీమ జిల్లా :** రావులపాలెం. ఘనంగా బీజేపీ నేత గండ్రోతు జన్మదిన వేడుకలు.పలు ఆలయాలను దర్శించిన వీరగోవిందరావు ప్రజాసేవకుడిగా నిస్వార్ధమైన రాజకీయ నాయకుడుగా నీతి నిజాయితీ నైతిక విలువల కలిగిన ప్రజానేతగా పేరొందిన మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు పుట్టినరోజు వేడుకలను చాలా నిరాబండారంగా నిర్వహించుకున్నారు గురువారం నాడు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని మొదటిగా తనకు జన్మనిచ్చిన తన తల్లీ గండ్రోతు పుణ్యవతి పాదాలకు నమస్కరించుకుని తల్లీ ఆశీర్వాదం అందుకున్నారు అనంతరం గ్రామంలోని పలు ఆలయాల్లో దేవత మూర్తులను ఆయన దర్శించుకుని గ్రామం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు పాత సెంటర్లో సంత మార్కెట్లో ఉన్న కాలజ్ఞాని పోతూలూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు కొత్త సెంటర్లో కొలువై ఉన్న కనకదుర్గమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ దర్శనానికి విచ్చేసిన గండ్రోతుకు ఆలయ కమిటీ చైర్మన్ వెలిగట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు అర్చకులు ఆశీస్సులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఉమా రామలింగేశ్వర స్వామివారిని వేణుగోపాలస్వామివారిని. గ్రామ దేవతలు సత్తమ్మతల్లీ ఏరిణమ్మతల్లీ పోలేరమ్మతల్లీ అమ్మవార్లను విఘ్నేశ్వరస్వామివారిని ఆంజనేయ స్వామి వారిని రామాలయాలకు ఆలయాలకు వెళ్లి ఆయన దర్శించుకున్నారు శివాలయంలో అర్చకులు శివకోటి దుర్గా చంద్రశేఖర్.దుర్గమ్మ ఆలయంలో అర్చకులు ఖండవిల్లి నారాయణచార్యులు (నాని ) సత్తమ్మ ఆలయంలో అర్చకులు ఖండవిల్లి శ్రీనివాసాచార్యులు ఆయన గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చి సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిలుతూ అభివృద్ధి చెందాలని వీరగోవిందరావును ఆశీర్వదించారు ప్రముఖ వ్యాపారవేత్త కొత్తపేట నియోజకవర్గం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. మురళీ కృష్ణ ఫరమ్స్ అధినేత వంటిపల్లి పాపారావు వీరగోవిందరావును ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఇరువురు సత్తమ్మతల్లీఅమ్మవారిని దర్శించుకున్నారు. బీజేపీ నేత గండ్రోతుకు వాట్సఫ్.ఫేస్ బుక్ సోషల్ మీడియాలో ఫోన్ల ద్వారా భారతీయ జనతా పార్టీ. తెలుగుదేశం జనసేన పార్టీల పలువురు ఎన్డియే కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు. అధికారులు .శ్రేయోభిలాషులు. మిత్రులు. యువకులు.బంధువులు. పాత్రికేయులు విసెష్ తెలియజేశారు.మంచి మనసుతో శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించిన ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదములు తెలియజేశారు.

# పెదబైలు పోలీస్ స్టేషన్‌లో అల్లూరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్,




**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా** సూచనలు ఇవ్వబడ్డాయి.... కేసు పరిష్కారం, మావోయిస్టు వారోత్సవాల సమయంలో భద్రత మరియు అక్రమ గంజాయిపై దృష్టి పెట్టండి. సాగు క్షేత్ర స్థాయిలో సంసిద్ధత మరియు సామర్థ్యాన్ని నిర్ధారించే చర్యలో భాగంగా, అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అమిత్ బర్దార్, ఐపీఎస్, పెదబైలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించడం మరియు కొనసాగుతున్న దర్యాప్తు పురోగతిని సమీక్షించడం ఈ సందర్శన లక్ష్యం. అక్కడికి చేరుకున్న వెంటనే, ఎస్పీ స్టేషన్ రికార్డులను ఆకస్మికంగా సందర్శించడం ప్రారంభించారు, వాటిలో క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ మరియు ఎన్ డి పి ఎస్ .కేసులు సహా వివిధ తీవ్రమైన మరియు చిన్న నేరాలకు సంబంధించిన కేసు డైరీలు ఉన్నాయి. ఈ పర్యటన సందర్భంగా, శ్రీ అమిత్ బర్దార్, ఐపీఎస్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నుండి కాన్స్టాబులరీ వరకు స్టేషన్ సిబ్బందితో సన్నిహితంగా సంభాషించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిని ఆయన నిశితంగా సమీక్షించారు మరియు వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి నిర్దిష్టమైన, ఆచరణీయమైన సూచనలను అందించారు. సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే వారాలకు సంబంధించిన కీలక ప్రాధాన్యతలను వివరించారు: మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అప్రమత్తత: మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో, ఈ ప్రాంతంలో భద్రతా చర్యలను పెంచాలని శ్రీ అమిత్ బర్దార్, ఐపీఎస్ కీలకమైన సూచనలు జారీ చేశారు. ఏరియా ఆధిపత్య వ్యాయామాలను తీవ్రతరం చేయడం, నిఘా సమాచారాన్ని సేకరించడం మెరుగుపరచడం మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి వ్యూహాత్మక చెక్-పోస్టులను ఏర్పాటు చేయడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు. పోలీసు బలగాలు అధిక అప్రమత్తతను కొనసాగించాలని మరియు పౌరుల భద్రత మరియు భద్రతను నిర్ధారించాలని ఆదేశించారు. అక్రమ గంజాయి సాగుపై కఠిన చర్యలు: అక్రమ గంజాయి (గంజాయి) సాగు పట్ల జిల్లా యంత్రాంగం యొక్క జీరో టాలరెన్స్ విధానాన్ని ఎస్పీ పునరుద్ఘాటించారు. రెవెన్యూ మరియు అటవీ శాఖతో సన్నిహితంగా సమన్వయం చేసుకోవాలని పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. అక్రమ తోటలను గుర్తించి నాశనం చేయడానికి శాఖలు చర్యలు తీసుకోవాలి. మాదకద్రవ్యాల సాగు మరియు అక్రమ రవాణాలో పాల్గొన్న వారిని పట్టుకోవడానికి ఒక ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించాలి, ఈ ముప్పును దగ్గరగా అరికట్టే లక్ష్యంతో. కమ్యూనిటీ పోలీసింగ్ మరియు ప్రజా సహకారం: ఎస్పీ .అమిత్ బర్దత్ సమాజంతో బలమైన సంబంధాలను ఏర్పరచుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆయన ప్రోత్సహించారు.

## కాంగ్రెస్, బి ఆర్ ఎస్,పార్టీల పోటా పోటీ పాలాభిషేకాలు




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణం లోని గాంధీ చౌరస్తా వద్ద జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పదిహేను కోట్లు మంజూరు చేయడం కాంగ్రెస్ బి అర్ ఎస్ పార్టీలు పోటాపోటీ పాలభిషేకాలు సంబరాలు చేసుకున్నారు.తమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చొరవ వల్లే నిధులు మంజూరుయ్యాయని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు,ముఖమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ ,తుమ్మల నాగేశ్వరరావు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ చిత్ర పటానికి పాలిభూషేకం చేయగా బి అర్ ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చొరవతో నిధులు వచ్చాయని బి ఆర్ ఎస్ నాయకులు సంబరాలు చేసుకొని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.

## శ్రీ దుర్గా దేవి నవరాత్రి వేడుకలు ఘనంగా



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఉప్పలమ్మ గుడిలో నవరాత్రి వేడుకల సందర్భంగా శ్రీ దుర్గా అమ్మవారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అమ్మవారి కీర్తనలు గానం చేస్తూ భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అరుణ్, ఆదిత్య విగ్నేష్ పటేల్, చారి, సాయి కలిసి అమ్మవారి పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులకు అయ్యగారు పవన్ శర్మ అమ్మవారి నైవేద్యం ప్రసాదంగా అందజేశారు

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

ఎంపీడీఓ రాజు, పారా డైరెక్టర్ థామస్ వెల్లడి




**సామాన్యుడి అస్త్రం కోనసీమ జిల్లా :** దేశంలో పేదరిక నిర్మూలన కోసం సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలని ఆలమూరు ఎంపీడీఓ ఏ రాజు, రావులపాలెం పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లిదానం అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై ఆరోగ్య,అంగన్వాడీ, పంచాయతీరాజ్ ఉద్యోగులు, సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు తీసుకోవలసిన నిబంధనలు, పౌష్టికాహారం, వాతావరణంలో సంభవించే మార్పులు, నాణ్యమైన విద్య, సురక్షిత త్రాగునీరు, అందరికి సమన్యాయం అనే అంశాలపై సుదీర్ఘంగా వివరించారు. అనంతరం పోషకాహార పోస్టర్లను ఆవిష్కరించి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్లకార్డులను ప్రదర్శించారు. పరిపాలన అధికారి ఎం.మెహర్ ప్రకాష్, ఐసీడీఎస్ సూపర్వైజర్ టీఎన్వీ నాగలక్ష్మి, మహిళా ఆరోగ్య సంరక్షణ కార్యదర్శి పి.జయమణి, కోఆర్డినేటర్ జి.చినదుర్గ, పారా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ ద్వారా పోషకాహార అవగాహన



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగాం జిల్లా మహంకాళి స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రంలోఈ పోషణ మాసం అవగాహన కార్యక్రమం భాగంగా బతుకమ్మ ఉత్సవం ఘనంగా జరిగింది. గర్భిణీలు, తల్లులు, బాలింతలు, కిశోర బాలికలతో పాటు అంగన్వాడీ ఉపాధ్యాయినీలు, ఆయాలు ఉత్సాహంగా పాల్గొని చిరుధాన్యాలు, పండ్లు, పూలతో బతుకమ్మలను అలంకరించారు ముఖ్య అతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ బి. పూర్ణిమ హాజరై పోషకాహారం ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయినీలు వలబోజు శ్రీవాణి, జి. స్వరూపారాణి, టీ. మాధవి, బి. స్వరూపారాణి మరియు అంగన్వాడి ఆయాలు లక్ష్మి, ప్రమీల, రేణుక, సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు, తల్లులు, గర్భిణీలు మరియు సమాజానికి పోషకాహారం యొక్క ప్రాధాన్యతను అవగాహన చేయించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

## కాత్యాయిని దేవిగా అమ్మవారి దర్శనం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ లోని 14వ వార్డ్ లో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి మండపంలో దసరా మహోత్సవాలు నాలుగు రోజుకి చేరుకున్నాయి. గురువారం అమ్మవారు కాత్యాయిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి అమ్మవారికి అభిషేకం అర్చన పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవ దుర్గా ఉత్సవ సమితి నిర్వాహకులు గన్ను కార్తీక్, గుగ్గిళ్ళ శ్రీధర్, సామ అనిల్, అసర్ల సుభాష్, తుడి దేవరాజు, సంతోష్ రాజ్,తేజ, అఖిల్, శ్రీకాంత్, నాని, చందు, సందీప్, తదితరులు ఉన్నారు

# గని ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల వారసులకు గ్రేడ్ త్రీ క్లర్కులు గా ఇచ్చేందుకు అంగీకారం.

– డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం పై యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రతినిధుల సంతకాలు.

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సింగరేణి లో గని ప్రమాదంలో మరణించిన కార్మికుల పిల్లలకు గ్రేడ్ త్రీ క్లర్క్ లు గా నియమించేందుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లోని రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యం తో గుర్తింపు సంఘం ఏఐటీయుసి జరిగిన ఒప్పందం పై సంతకాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో మైన్ యాక్సిడెంట్లో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 2009 అగ్రిమెంట్ ప్రకారం నాడు గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటీయుసి ఒప్పందం మేరకు సంస్థలో ఉన్న టెక్నికల్ అర్హత కలిగిన డిపెండెంట్ లకు మాత్రమే సూటబుల్ ఎంప్లాయిమెంట్ అనగా సూపర్వైజర్లు గా, టెక్నీషియన్స్ గా అవకాశం కల్పించబడిందని, కానీ నాన్ టెక్నికల్ డిగ్రీ కలిగి ఏదేని ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి డిపెండెంట్ లకి అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తున్నారని, ఈ మధ్యకాలంలో ఇలాంటి ప్రమాదాలు జరిగి చాలామంది ఉద్యోగులు చనిపోయారని, వారి పిల్లలకు కూడా సూటబుల్ ఉద్యోగాన్ని యాజమాన్యం కల్పించలేదని, అందువల్ల గుర్తింపు సంఘం గా ఎన్నికైన తర్వాత వీరి సమస్యను



దృష్టిలో పెట్టుకొని స్ట్రక్చరల్ కమిటీలో ఈ డిమాండ్ ని చేర్చి యాజమాన్యంతో అగ్రిమెంట్ చేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఇది చట్టబద్ధంగా ఉండాలని పారిశ్రామిక వివాదాల చట్టం 12 (3) ప్రకారం త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం గురువారం హైదరాబాదులో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యం మరియు గుర్తింపు సంఘం నాయకుల మధ్యన అధికారిక వ్రాతపూర్వక ఒప్పందం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఎవరైనా ఉద్యోగి ఈ మధ్యకాలంలో మైన్ యాక్సిడెంట్కు గురై చనిపోయిన వారి వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారందరూ కూడా ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ ఎంప్లాయ్మెంట్ నాన్ టెక్నికల్ వారందరికీ గ్రేడ్ 3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగము కల్పించబడుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో అర్హులు ఎవరైనా ఉన్నచో ఇట్టి ఒప్పందం ప్రకారం సర్కులర్ జారీ కాగానే దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. అదె విధంగా సింగరేణి



ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉన్న ప్రతి డిమాండ్ ను ఇప్పటికే స్ట్రక్చరల్ కమిటీలలో పెట్టి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించి అన్ని డిమాండ్లను పరిష్కరించుటకు గుర్తింపు సంఘం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే కొన్ని ఒప్పందాలను అమలు చేస్తూ సర్క్యులర్ లను యాజమాన్యం జారీ చేసిందని ఆయన అన్నారు. ఇంకా కొన్ని సర్క్యులర్ లు రావాల్సి ఉన్నాయని, కొన్ని డిమాండ్ల పై కమిటీలు వేసి కమిటీ రిపోర్ట్ ప్రకారం అమలు చేయుటకు యాజమాన్యం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. కనుక గని కార్మికులు ఇట్టి విషయాలను దృష్టిలో ఉంచుకొని గుర్తింపు సంఘంపై విశ్వాసముంచాలని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో యాజమాన్య ప్రతినిధుల తో పాటు ఏఐటీయుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీర భద్రం, ముస్కే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐఎం లో యువత చేరిక సమాజంలో సమ సమాజ స్థాపన యువత పాటుపడాలి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి సమాజ మార్పు కోసం సమసమాజ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే కుళ్లు రాజకీయాలకు స్వస్తి పలికి నవ సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఎం పట్టణ నాయకులు పంతం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జనగామ పట్టణానికి చెందిన చింతకింది అజయ్ కుమార్ కుర్రముల శ్రీకాంత్ సిపిఎం పార్టీ లో చేరారు వారికి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ పట్టణంలో ప్రజా సమస్యలు అనేకం పేరకపోయాయని పట్టించుకునే నాథుడు లేడని ఇలాంటి తరుణంలో యువత సిపిఎం పార్టీలో చేరి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యి మెరుగైన సమాజం నిర్మాణం అవుతుందని ఈ సందర్భంగా అన్నారు. యువతను పార్టీలోకి తీసుకురావడం ద్వారా సమాజ మార్పు కోసం, కార్మిక-రైతుల హక్కుల కోసం సీపీఐఎం మరింత బలోపేతంకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య జిల్లా కమిటీ సభ్యులు గోపి సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు వారి చేరికతో పార్టీకి కొత్త ఉత్సాహం నింపబడిందని, యువత పోరాట పంథా పార్టీకి శక్తివంతమైన బలంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బూడిద గోపి, జోగు ప్రకాష్, పంతం సాయి ప్రసాద్, బొట్ల శ్రవణ్ హృదయపూర్వక స్వాగతం పలికారు.

# హనుమకొండలో ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ చేతుల మీదగా పోస్టర్ ఆవిష్కరణ

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఉదయం ఉమ్మడి వరంగల్ ప్రెస్ క్లబ్లో జరిగింది. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది భారత సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం, ప్రధాన సమాచార కమిషనర్, ఇతర సమాచార కమిషనర్ల నియామకానికి సిఫారసులు చేసే కమిటీ. ఈ కమిటీ ప్రధానంగా కేంద్రపాలకులు, ముఖ్యమంత్రి, పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు మొదలైన వారు సభ్యులుగా ఉంటుంది. సమాచార హక్కు చట్టంలో సెక్షన్ 12 ప్రకారం, ఈ కమిటీకి ప్రధానం ఉంది. ప్రధానమంత్రి కమిటీ చైర్మన్గా ఉంటారు, తదితర సభ్యులు ఇందులో ఉంటారు. ఈ కమిటీ ప్రభుత్వ





సమాచార కమిషనర్లను నియమించి, సమగ్ర పర్యవేక్షణ చేస్తుంది. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి, రాష్ట్ర ఉపఅధ్యక్షులు గోపినాథ్ కట్టేకోల,మీసాల విజయ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు,జనగాని నాగరాజ్ జిల్లా ఇంచార్జ్. కొంగటి రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు. పల్లంకొండ విజయ్ సూర్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పెరుమాండ్ల రవి కన్వీనర్, పసునూటి కుమార్ స్వామి కోఆర్డినేటర్, పోడేటి శివ ప్రధాన కార్యదర్శి, బైరగోని ధనుష్ కో కన్వీనర్, కాశ బోయిన అరవింద్ అధికార ప్రతినిధి మస్కా అన్వేష్ వర్కింగ్ ప్రెసిడెంట్. గోల్కొండ రజనీకాంత్ ఉపాధ్యక్షులు, జన్ను సదానందం కార్యదర్శి, కుమ్మరి కుమార్ స్వామి కార్యదర్శి, తుపాకుల దశరథం కార్యదర్శి,కోవరాజు సాగర్ కమలాపూర్ మండల అధ్యక్షులు, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్,తదితరులు పాల్గొన్నారు. అక్టోబర్ 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న ఆవిర్భావ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

## అల్లూరి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కలెక్టర్ దినేష్ దిశానిర్దేశం

టూరిజం ప్రాజెక్టులపై కలెక్టర్ సమీక్ష సింగిల్ యూజ్ ప్లాస్టిక్పై కఠిన చర్యలు

పర్యాటకులకు ఆకర్షణీయంగా జిల్లాను మలిచే ప్రణాళికలు



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా సిబిటీయూఎస్ 21233 కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భోగంగా ఫోన్ స్పెషల్, ట్రావెల్ హెరిటేజ్ ప్రాజెక్టులపై పురోగతి నివేదికలు పరిశీలించారు. అలాగే కారవాన్ టూరిజం జోన్ పై కూడా రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్న కలెక్టర్, "ప్రధాని కూడలి సమీపంలో పర్యాటక సదుపాయాల కోసం ఎకరం భూమి ఎంపిక చేయాలి" అని తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. టూరిజం కన్సల్టెంట్తో మోడల్ హౌస్ రూపకల్పన చేయాలని సూచించారు. ప్లాన్లను ఆధునిక దిశగా మారుస్తూ పర్యాటకులకు ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని చెక్పోస్టుల వద్ద ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో తిరుమణిణి పూజ, రంప ప్రాజెక్ట్ అధికారి బాచీ సుమార్యాస్మరణీ రాజ్, చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్, జిల్లా పోరెస్టు అధికారి పి.వి. సంతినరెడ్డి జిల్లా పంబోయి అధికారి పి.పి. చంద్రశేఖర్, డివిజనల్ అధికారి పి.ఎస్. మార్, యారిజం అధికారి జి.దాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధరి ప్రాంగణంలో సిసి రోడ్లు పనులు ప్రారంభించిన మెదక్ ఎంపీ..

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధిని చూపాలని, ప్రజల మేలు కోసం కమీషన్లకు ఆశపడకుండా మంచి పనులు,నాణ్యతతో కూడిన పనులను చేయండని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా వర్గల్ గిరి శ్రీ విద్యా సరస్వతీ అమ్మవారిని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 10 లక్షల రూపాయల ఎంపీ తన సొంత నిధులతో సీసీ రోడ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం స్థానిక నేత ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆరెస్, 20 నెలల కాంగ్రెస్ లు మీడియా ముందుకు స్పేస్ కోసం వచ్చి మాట్లాడుతున్నారని ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు.బిఆరెస్, కాంగ్రెస్ లు ఒక నాణెంకు బొమ్మ బొరుసులేనన్నారు.ఏ గ్రామంలో రోడ్లు సరిగ్గా లేవుని నెల రోజులు వర్షాలు పడితే రాష్ట్రంలో రోడ్లన్నీ కొట్టుకుపోయాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే మేమైన 14,15 ఫైనాన్స్ నిధులను అందిస్తాం అనుకున్నాం సర్పంచులు గ్రామాల్లో పనులు చేస్తారని అనుకున్నామని,20 నెలల నుండి మీనమేషాలు లెక్కపెడుతుందనీ స్థానిక ఎన్నికలు పెట్టడం లేదన్నారు. పంచాయతీ ఎన్నికల సమరం మొదలైతే ప్రజలు గ్రామాల్లోని రోడ్లను చూసి బేరాజు చేసి పనిచేసే పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు.మేము వేసిన జాతీయ రహదారులు, గ్రామాల్లోని రోడ్లు రెండు బ్లాక్ టాప్ రోడ్లే కానీ జాతీయ రహదారులు బాగున్నాయిని చెప్పారు .గ్రామాల్లోని ఒక రోడ్డు సరిగ్గా



లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షుడు బాల్రెడ్డి,

## నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి క్వింటల్ బియ్యాన్ని అందజేసిన బిజెపి నాయకుడు

బండారు మహేష్



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల మొదటి వార్డులో ఇటీవల ఆకస్మికంగా బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన చింతకింది లక్ష్మీనరసింహ కుమారుడు చింతకింది బాబు 26 సంవత్సరాల యువకుడు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని క్వింటాల్ బియ్యాన్ని అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ బిజెపి నాయకులు బండారు మహేష్ వారి వెంట బిజెపి సీనియర్ నాయకులు కోదండం శ్రీనివాస్ రెడ్డి పెండ్యాల శ్రీనివాస్ రెడ్డబోయిన లింగం ముదిరాజ్ రాయపోల్ ఆనందసాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధి అవకాశాలు కొనసాగించాలని మాడగడ ప్రజల వినతి

మేఘాల వ్యూపాయింట్ వద్ద 300 కుటుంబాల జీవనాధారం సంకటంలో

సమస్య పరిష్కారానికి కృషీ చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**సామాన్యుడి అస్త్రం పాడేరు :** అరకులోయ మండలంలోని ప్రసిద్ధ పర్యాటక స్థలం మాడగడ మేఘాల వ్యూపాయింట్ వద్ద గిరిజనులు టీ, కాఫీ, టిఫిన్, భోజనాలు, మొక్కజొన్న పొత్తులు, సంప్రదాయ వంటకాలు అమ్ముతూ స్వయం ఉపాధి పొందుతున్నారు. అంతేకాకుండా థింసా నృత్యాలు, గిరిజన సంప్రదాయ వస్త్రాల ప్రదర్శన, ఆటోలు, క్యాబ్లు నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల అటవీశాఖ అధికారులు ఈ ప్రాంతం అటవీ భూభాగమని పేర్కొని ఎటువంటి కార్యకలాపాలు చేయరాదని హెచ్చరించారు. దీనిపై మాడగడ గ్రామ పంచాయితీ సర్పంచ్ పీ. జ్యోతి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మేఘాల వ్యూపాయింట్ అభివృద్ధి పూర్తిగా ప్రజల కృషితోనే జరిగిందని, అప్పటివరకు ఎటువంటి సహకారం అందించని అటవీశాఖ ఇప్పుడు వ్యాపారాలు నిషేధించడం అన్యాయమని ప్రశ్నించారు. సుమారు 300 కుటుంబాలు ఈ ప్రాంతంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నాయని, ఇది ఆగిపోతే వారి భవిష్యత్తు చీకటిలో పడిపోతుందని ఆందోళన



వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వ జోక్యంతో ఉపాధి అవకాశాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మాడగడ పంచాయితీ ప్రజలు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే స్పందన ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ "ఈ సమస్యను తప్పకుండా పరిష్కరించేందుకు నా వంతు కృషీ చేస్తాను. సంబంధిత ప్రభుత్వ అధికారులతో ఫోన్లో చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వాబి రామ్ మూర్తి, ఉపాధ్యక్షుడు పల్టసింగి విజయ్ కుమార్, ముఖ్య నాయకులు మండ్యకెట్టి బాలరాజు, జన్ని నరసింహమూర్తి, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించవలసిన బాధ్యత మనందరిదీ






**సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**అంగన్వాడీ వర్కర్లు బాధ్యతగా పనిచేయండిలి**
**రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ చైర్మన్**
**డాక్టర్ రాయపాటి శైలజ**

**సామాన్యుడి అస్త్రం పాడేరు :** ఆడపిల్లలనున రక్షించవలసిన బాధ్యత మన అందరిదీ అని ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. గురువారం ఐటీడీఏ కాఫీ హౌస్ లో జరుగుచున్న నవరాత్రి పోషణ మహా 8 వ రాష్ట్రీయ పోషణ మహోత్సవాలు 2025 ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐ టి డి ఎస్ చే జిల్లాలో దొరికే పోషకాహార ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన గర్భిణీ స్త్రీలు కు ఐ టి డి ఏ పిఓ తిరుమణి పూజ తో పాటు ఆమె చేతుల మీదుగా మంతం మరియు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కడికి చేసిన మహిళలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా సార్ధకత కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు రూపొందించాయని అన్నారు. ప్రతి మహిళ ఈ పథకాలు ఉపయోగించుకొని ఒక వ్యాపారవేత్తగా ఎదగాలని సూచించారు. మహిళలందరూ తమ ఆరోగ్యం పట్ల మరియు తమకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని పోషణ మహా కార్యక్రమానికి చేపట్టారని అన్నారు. ప్రత్యేకంగా ఈ జిల్లాలో శిశు మరణాలు మరియు రక్తహీనత ఎక్కువ ఉన్నాయని తెలిసిందని అన్నారు. ఇక్కడ స్టాల్స్ లో ప్రదర్శించే పోషకాహారాలు బట్టి ప్రకృతి లో మంచి పోషకాహారాలను ఉన్నాయని ఆ పోషకాహారాలు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న బాల సంజీవిని బాల అమృతాన్ని ప్రతి మహిళ తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీలు అందరూ పెద్ద పాత్ర పోషించి బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ఆడపిల్లలకు చదువు ఎంత ఉపయోగకరమో అని వివరించారు. ప్రతి ఆడపిల్ల చదువుకొని తన సొంత కాల మీద నిలబడాలని సూచించారు. చదువుకుంటే సమాజంలో వచ్చే ప్రతి సమస్య ఎదుర్కొనే శక్తి వస్తుందని తెలియజేశారు. ప్రతి అబ్బాయి గారి అబ్బాయి చదువుకుంటేనే వాళ్లు మరియు వారి కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కూల్ డ్రాప్ ఓట్స్ వల్ల టీనేజ్ ప్రెగ్నెన్సీ మరియు మోసపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటివి జరగకుండా గ్రామ సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడీలు బాధ్యత వహించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలల్లో సబ్జెక్టు గురించే కాకుండా సామాజిక బాధ్యతలు కూడా పిల్లల నేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల్లో శ్రీ శక్తి గురించి ఆమె వివరించారు. శ్రీ శక్తి లో మిగిలే డబ్బులు మహిళలు తమ పిల్లలు చదువుకోటానికి మరియు ఎదగడానికి ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. శేఖర్ ప్రేమ పట్ల జాగ్రత్త వహించాలని ఆదేశించారు. మనకు తెలియని వ్యక్తికి ఫొటోస్ షేర్ చేయకూడదని సూచించారు. ఫోన్లు ఉపయోగం వల్ల పిల్లలు ఎక్కువ చెడిపోతున్నారని అన్నారు. తల్లి తండ్రి పర్యవేక్షణలో ఫోన్లు ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఉద్యోగాల పేరిట సైబర్ క్రైమ్ లో చాలామంది మోసపోతున్నారని తెలియజేశారు. సీడ్ ఆర్గనైజేషన్ వాళ్ళ మహిళా తస్మాత్ జాగ్రత్త అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. మహిళ వ్యాపార వ్యక్తులైన కుంబిడి నిర్మల, పాంగి భవాని, అలాగే లక్ష్మి, పూలమ్మ చిట్టెమ్మ శాలువా మరియు మొమెంటుతో సత్కరించారు. అనంతరం మీడియా కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా హెడ్ క్వార్టర్ పాడేరులో ఈరోజు చాలా ఉపయోగకరమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. మన జిల్లాకి రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ రావడం చాలా ఆనందకరమని అన్నారు. వివిధ మహిళలు మరియు శిశువుల కోసం చాలా అవగాహన సదస్సులు జిల్లాలో చేపట్టామని పేర్కొన్నారు. మహిళలకు ఉన్న హక్కులు మరియు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పై లీగల్ అవేర్నెస్ కార్యక్రమం మరియు ప్రభుత్వ తోడ్పాటు పై రివ్యూ కార్యక్రమం జరిగిందని అన్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత పగడ్బందీగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ పలు అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి అందుబాటులోకి తీసుకుని వచ్చామని తెలియజేశారు. డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ కమిటీ వల్ల చాలా ఫేసెస్ బయట పడుతున్నాయని అన్నారు. చార్జింగ్ ద్వారా జిల్లాలో మండల స్థాయిలో మరియు సచివాలయం స్థాయిలో ఫోక్సో చట్టం మరియు మహిళల లీగల్ చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టామని అన్నారు. మహిళలు పనిచేసే స్థాయిలో సమస్యలు ఏర్పడితే ఇంటర్నల్ సెంట్రల్ కమిటీ మరియు లోకల్ సెంట్రల్ కమిటీ ఫిర్యాదు చేయొచ్చు పేర్కొన్నారు. రాష్ట్ర స్టేట్ ఉమెన్స్ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ గారు మీడియా కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ కలెక్టర్స్ అందరూ మహిళలను రక్షించే కమిటీ కమిటీలన్నీ ఉపయోగకరంలోకి ఉండాలని అభ్యర్థించారు. ఈరోజు ఈ కార్యక్రమంలో డొమెస్టిక్ వైలెన్స్ పోక్సో చట్టం సైబర్ క్రైమ్ డొమెస్టిక్ క్రైమ్ పలు విషయాలపై మహిళలకు అవగాహన తెలియజేయడం జరిగింది. స్కూల్ రాపోర్ట్ రేషియో తగ్గించాలని అధికారులు ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ స్టార్ట్ చేయడం చాలా ఆనందకరంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వం తోపాటు మీడియా, ప్రజలు అందరూ అవగాహన కార్యక్రమాలు మరియు సహకారం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, పి డి ఐ సి డి ఎస్ పడాలి ఝాన్సీరామ్, డిఆర్డిఏ పిడి వి మురళి, 11 మండలాల సిడిపివోలు, సూపర్వైజర్లు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో బతుకమ్మ సంబరాలు..





సాంప్రదాయ రీతిలో అంగరంగ వైభవంగా వేడుకలు

**సామాన్యుడి అస్త్రం, చందానగర్ :** తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బతుకమ్మ ఉత్సవాలు చందానగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా జరిగాయి. స్థానిక గంగారాం బేబీ పౌండ్ వద్ద డిప్యూటీ కమిషనర్ శ్రీమతి డి. శశిరేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ప్రాంతమంతా పూలకలువలతో కళకళలాడేలా చేశాయి. మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ గీతాలు, తాళంతో అడుగులు వేస్తూ మహిళలు ఆడిన ఆటలు సందడి వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు, పి ఏ సి చైర్మన్ అరేకపూడి గాంధీ, శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడుతూ ఉత్సాహాన్ని పెంచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాల ప్రతీక. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇంత చక్కగా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం. పూల పండుగ కేవలం ఒక ఆచారం కాదు, ఇది తెలంగాణ సంస్కృతికి అద్దం పడే వేడుక" అని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ శశిరేఖ మాట్లాడుతూ "ప్రతి ఏటా బతుకమ్మ పండుగను మరింత ప్రత్యేకంగా, ప్రజలంతా భాగస్వామ్యమయ్యేలా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ కృషి చేస్తుంది" అని అన్నారు. సాంప్రదాయ పూలకలువలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో చందానగర్ సర్కిల్ పరిధి బతుకమ్మ వేడుకలు పండగ వాతావరణాన్ని అలరించాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొని సంబరాల్లో మునిగిపోయారు.

# శిల్పారామం వేదికగా నవరాత్రి సందడి

చేనేత చిరల జాతర.. 'నవదుర్గామృతం' భరతనాట్యం ఆకట్టుకుంది

**సామాన్యుడి అస్త్రం, హైదరాబాద్, మాదాపూర్ :** నవరాత్రి, బతుకమ్మ, దసరా సంబరాలు శిల్పారామంలో వైభవంగా మొదలయ్యాయి. భారత ప్రభుత్వ హ్యాండ్లూమ్స్ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం, వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సారీస్ ఆఫ్ ఇండియా మేళా" సందర్శకులను ఆకర్షిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన నూరుకి పైగా చేనేత స్టాల్స్‌లో బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, కాశ్మీరీ తదితర ప్రత్యేక చీరలు ప్రదర్శనకు నిలిచి కొనుగోలుదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ మేళా సందర్శకులకు చేనేత సాంప్రదాయాన్ని దగ్గరగా పరిచయం చేస్తోంది. సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా గురువు శ్రీమతి గౌతమీ రవిచంద్ర శిష్యబృందం అందించిన "నవదుర్గామృతం" భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేసింది. గాయత్రీ, నవ్య, మౌనిక, జోషునికా, నిఖిల, శ్రీనిధి, సుభిక్ష, మీనాక్షి, జెస్సిదేవి నవదుర్గల రూపంలో మెప్పించగా, సానియా, ఇందిరా, వసంత, దీక్ష, రష్మిక, వర్ష, జయశ్రీ, షణ్ముఖి, తన్వి, విహా, కౌశిక, ప్రవల్లిక, కాత్యాయని, దేవాంశ తదితర నర్తకీమణులు అద్భుతమైన నృత్యకౌశలాన్ని ప్రదర్శించి చప్పట్ల వర్షాన్ని కురిపించారు.




చేనేత చీరల అందాలు, సాంప్రదాయ నృత్యరసాలు కలసి శిల్పారామంలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చేశాయి.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం

: కైతాపురం జితేందర్



**సామాన్యుడి అస్త్రం, హఫీజ్‌పేట్ :** భారతీయ జనసంఘ్ అధ్యక్షులు, బీజేపీ వ్యవస్థాపక సభ్యులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన, సేవా పక్షం కో–కన్వీనర్ ఆళ్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజయ్ సిటీ, శ్రీ సాయి రామ్ కాలనీ, హఫీజ్‌పేట్ ప్రభుత్వ ఆస్పత్రి, పాఠశాల, ఆల్విన్ కాలనీలో ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం "ఏక్ పేడ్ మాకే నామ్" నినాదంతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం. బోధనా వృత్తిని వదిలి, తనను తాను పూర్తిగా ఆర్ఎస్ఎస్ కు అంకితం చేసి, భారతీయ జనసంఘ్ అధ్యక్షుడిగా, బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఆయన ప్రతిపాదించిన 'అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయం' నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది. విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఆయన లక్ష్యం" అని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్, మాజీ ప్రతినిధి అజిత్ సేనాపతి, గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు, ఓబీసీ మోర్చా కన్వీనర్ పృథ్వీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో, కార్యదర్శి సుబ్బారావు, నాయకులు రామారావు, కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

సమీక్షా సమావేశంలో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**సామాన్యుడి అస్త్రం, చందానగర్ :** చందానగర్ సర్కిల్ కార్యాలయంలో పి ఏ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప కమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ "చందానగర్, మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవ్వాలి. అసంపూర్తిగా మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు మౌలిక వసతులు అందించాలి. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు సమకూర్చుతాను. పనులలో వేగం పెంచి, నిధుల మంజూరు సకాలంలో జరిగేలా కృషి చేస్తాను" అన్నారు. అలాగే, రోడ్ల విస్తరణ, విధి దీపాల సమస్య పరిష్కారం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా మాన్‌సూన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. "ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించడం మన కర్తవ్యము. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు సాగాలి" అని గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఇంద్రబాయి, డిఈలు శ్రీదేవి, దుర్గాప్రసాద్, ఏఈలు సంతోష్ రెడ్డి, సంతోష్, మన్యం, టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## రిహాబ్ సెంటర్‌లో దారుణం

మియాపూర్‌లో డ్రగ్స్ బానిస హత్య





**సామాన్యుడి అస్త్రం, మియాపూర్ :** మాదకద్రవ్యాల బానిసల పునరావాస కేంద్రంలోనే రోగి హత్యకు గురైన ఘటన మియాపూర్‌లో చోటుచేసుకుంది. రఫా డ్రగ్స్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న సందీప్ (39) అనే రోగి బుధవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ఏపీలోని పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన సందీప్ గత ఎనిమిది నెలలుగా రఫా పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతున్నాడు. అదే సెంటర్‌లో నెల రోజులుగా నల్గొండకు చెందిన ఆదిల్, బార్షాస్‌కు చెందిన సులేమాన్ కూడా డిఅడిక్షన్ చికిత్స పొందుతున్నారు. ఈ ముగ్గురు మధ్య తరచూ మాటామాటా జరిగేది. బుధవారం రాత్రి చిన్న గొడవ పెద్దదైపోవడంతో, కోపోద్రిక్తులైన ఆదిల్, సులేమాన్ కలిసి సందీప్‌పై దాడి చేశారు. దారుణంగా కొట్టి, అక్కడికక్కడే అతన్ని చంపేశారు. రిహాబిలిటేషన్ సిబ్బంది సమాచారంతో వెంటనే మియాపూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చిన్న గొడవ.. చివరికి ప్రాణం పోయిన ఈ సంఘటన స్థానికుల్లో కలకలం రేపింది. పునరావాస కేంద్రంలోనే ఇలాంటి సంఘటన జరగడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అన్నదానం అర్చకుల ఆశీర్వచనం అనిల్ కుమార్ యాదవ్‌పై అమ్మ అనుగ్రహం





**అస్త్రం, శేరిలింగంపల్లి** : నవరాత్రుల వైభవం, అమ్మవారి ఆరాధనతో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి అంతా భక్తి క్షేత్రంగా మారింది. చందానగర్ డివిజన్‌లో యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు పోటెత్తారు. భజనలు, శక్తి ఆరాధనతో ఆ పరిసరాలు ఆధ్యాత్మికతతో కళకళలాడాయి. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని, అర్చకుల నుండి ఆశీర్వచనం పొందారు. భక్తులందరితో కలిసి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తజనులకు స్వయంగా ప్రసాదం అందించడం ఆయనకు మరింత ఆధ్యాత్మికతను చేరువ చేసింది. "అన్నదానం అనేది మహాదానం" అన్న భావనను ఆచరణలో చూపుతూ, ప్రతీ ఒక్కరూ సంతృప్తి చెందేలా అన్నపానీయాలను పంపిణీ చేశారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరితో భక్తిస్ఫూర్తితో మమేకమవుతూ అనిల్ కుమార్ యాదవ్ అందరి మనసులను గెలుచుకున్నారు. అన్నదానంలో పాలుపంచుకోవడం మాత్రమే కాకుండా, అమ్మవారి ఆలయ పూజారుల నుండి ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. "మా అమ్మ అనుగ్రహం ఎల్లప్పుడూ మీపై ఉండాలని, ప్రజాసేవలో మీరు ముందంజలో ఉండాలని" అర్చకులు ఆశీర్వదించారు. స్థానికులు, భక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రజలతో కలిసిపోతూ, వారి సుఖదుఖాల్లో భాగస్వామిగా నిలిచే నాయకులు ఎప్పుడూ ప్రజల మనసుల్లో నిలుస్తారు. అనిల్ కుమార్ యాదవ్ సాదాసీదా తీరు, అన్నదానంలో భాగస్వామ్యం ఆయన వ్యక్తిత్వాన్ని చూపుతుంది" అని ప్రశంసించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాలేదు. ప్రజలతో నాయకుడి మమకారం, భక్తుల సమూహం, అర్చకుల ఆశీర్వచనం కలిసి ఆ సందర్భాన్ని మరింత విశిష్టంగా మార్చాయి.

# నవరాత్రి పవిత్ర వేళలో అన్నదానంతో భక్తి సేవ

**అస్త్రం, కొండాపూర్ :** నవరాత్రి పర్వదినాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్‌లోని లింగంపల్లి, మస్జిద్ బండ, ఆర్జీకే కాలనీల దేవీ అమ్మవారి మండపాలు ఆధ్యాత్మికతతో కళకళలాడాయి. భక్తుల రద్దీతో మండపాలు సందడిగా మారగా, ఆధ్యాత్మిక వాతావరణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రజలతో కలిసి పాల్గొని విశేష ఆకర్షణగా నిలిచారు. మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా వివిధ మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భాగంగా భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించి, ప్రసాద వితరణ చేయడం ఆయన ఆధ్యాత్మికతతో పాటు ప్రజలతో మమకారాన్ని ప్రతిబింబించింది. "నవరాత్రి పవిత్ర సందర్భంలో అన్నదానం మహా పుణ్యకార్యం. దేవీ అమ్మవారి ఆశీర్వాదాలు అందరికీ లభించాలని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను" అని రవి యాదవ్ భక్తుల మధ్య పేర్కొన్నారు. స్థానిక భక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ "అన్నదానంలో పాలుపంచుకుని భక్తులతో కలిసి సమానంగా పాల్గొనడం



రవి యాదవ్ వినయాన్ని చూపిస్తుంది. రాజకీయ నాయకుడిగా కాకుండా, భక్తుడిగా వ్యవహరించడం ఆయనకు ప్రత్యేకతను తెచ్చిపెడుతోంది" అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు, భక్తుల ఆదరణ, అన్నదానం పుణ్యయిఇవి కలసి నవరాత్రి ఉత్సవాలను మరింత విశిష్టంగా మార్చాయి.

# శ్రీ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం

**శ్రీ పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి**

**అస్త్రం, గచ్చిబౌలి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గల కార్పొరేటర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన చేసిన శ్రీ పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, పార్టీ రాజకీయ సిద్ధాంతం ఏకాత్మతా మానవతా వాదాన్ని రూపొందించడంలో, పార్టీని దేశమంతటా విస్తరించడంలో ఆయన చేసిన కృషి ఎన్నటికీ మర్చిపోలేనిది. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. ఇది భారతదేశం ఒక స్వతంత్ర, స్వాలంబన దేశంగా ఉండటమే ప్రధాన ఉద్దేశ్యం. వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సోషలిజం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారత దేశం ఆధారపడ కూడదని పేర్కొన్నాడు. తాను ప్రవచించిన, నిర్దేశించిన మార్గం అంత్యోదయతో ప్రభుత్వ ఫలాలు అట్టడుగు వర్గానికి చెందిన అత్యంత చివరి వ్యక్తి వరకు



చేరుకోవాలన్న దృఢ సంకల్పం బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో సమర్ధవంతంగా కొనసాగుతుందన్న విశ్వాసం సమాజంలో కనిపిస్తుంది. అన్ని అన్నారు. పండిట్ దీన్ దయాల్ జీ స్ఫూర్తితో సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు భారతదేశాన్ని ప్రపంచంలోనే పరమ వైభవ స్థితిలో ఉంచేందుకు భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో విశేష కృషి భవిష్యత్తులో నిర్మాణం అవుతూనే ఉంటుంది. దీన్దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు, ఆలోచనలను అంకిత భావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు సంజీవ, నరసింహ రాజు, బాలకృష్ణ, సురేందర్, బబ్లూ సింగ్ ,శేఖర్, సుబ్రమణ్యం, శ్యామ్ యాదవ్, గోపాల్ విశాల్ సింగ్,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగలో దొంగలకు చెక్ దొంగతనాలు నివారించేందుకు మియాపూర్ పోలీసులు అవగాహన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం, మియాపూర్ :**దసరా పండుగ సందర్భంగా దొంగతనాలు, చోరీలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మియాపూర్ పోలీసులు ప్రజల్లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. కాలనీలలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ (పి ఏ యస్) ద్వారా ప్రజలకు జాగ్రత్తలపై సూచనలు అందిస్తున్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా- ఇంటిని లాక్ చేసి బయటికి వెళ్తున్నప్పుడు తలుపులు, కిటికీలు బిగించి వెళ్ళాలని, - నగలు, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో వదిలిపెట్టకూడదని,- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.పండుగ సెలవులను దొంగలు అవకాశంగా తీసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పొరుగువారితో అప్రమత్తంగా ఉండడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని పోలీసులు తెలియజేశారు. మియాపూర్ డీఐ మాట్లాడుతూ"ప్రజల సహకారంతోనే దొంగతనాలను నివారించగలం. కాలనీల వారందరూ అప్రమత్తంగా ఉండాలి. ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి" అని సూచించారు. దసరా పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో సేవా స్ఫూర్తి



**అస్త్రం, బొల్లారం** మున్సిపాలిటీలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, సేవా దృక్పథం దీన్‌దయాళ్ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ "పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ సిద్ధాంతం మనకు ఎల్లప్పుడూ ప్రేరణ. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే నిజమైన రాజకీయ లక్ష్యం కావాలి" అని పేర్కొన్నారు.జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదన ప్రోత్సాహం ద్వారానే భవిష్యత్ తరాలకు శుభకరమైన జీవనాన్ని అందించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అఖిల్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. దీన్‌దయాళ్ ఆలోచనలను ఆచరణలో చూపిస్తూ సమాజానికి సేవ చేయాలన్న ఉద్దేశంతో అందరూ ఒకే వేదికపై అంకితభావాన్ని వ్యక్తం చేశారు.

## కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. కవిత పంచాయతీ వేరే అంశం

-మొదటిపేజీ తరువాయి

అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపొచ్చు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయతీ. కాంగ్రెస్‌తో కవితకు ఏంటి సంబంధం. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్ రెడ్డిది రెండున్నర ఏళ్ల నుంచి గత ప్రభుత్వం రికార్డు చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియో సంస్థకు గత ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని చెప్పుకొచ్చారు.

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని అన్నారు. "భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే.. ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుంది. మెట్రో విస్తరణలో సీఎం వ్యవహారశైలి సమంజసంగా లేదు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటా. ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది. మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం.. వారే తేల్చుకోవాలి. మెట్రోకు అన్ని రకాలుగా మా సహకారం ఉంటుంది. కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయి. ఆ అంశం పరిశీలనలో ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలకు భాజపా భయం పట్టుకుంది. భారత రాష్ట్ర సమితితోనో, కాంగ్రెస్ తోనో కలిసే ప్రసక్తే లేదు. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాలు నడిపాయి. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతిచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

**బన్స్వారా:** '11 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు ఎలా ఉండేవో మీకు తెలుసు. పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది. వారు దేశ ప్రజలను దోచుకున్నారు. నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది. వారి కోపానికి కారణం కూడా ఇదే. 2017లో మేము జీఎస్‌టీని తీసుకువచ్చాం. దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం. ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్‌టీ సంస్కరణలు అమలయ్యాయి. దేశం 'జీఎస్‌టీ బచత్ ఉత్సవ్' జరుపుకుంటోంది' అని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బన్స్వారాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పేర్కొన్నారు. గురువారం రాజస్థాన్‌లో పర్యటించిన ప్రధానిమోదీ రూ.1,22,100 విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'విద్యుత్ ప్రాముఖ్యతను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు. 2014లో నాకు సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు, దేశంలో 2.5 కోట్ల ఇళ్లకు విద్యుత్



కనెక్షన్ లేదు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా, 18 వేల గ్రామాలలో ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్లు లేవు. ప్రధాన నగరాలు గంటల తరబడి విద్యుత్ కోతలను ఎదుర్కొన్నాయి. గ్రామాల్లో 4-5 గంటల విద్యుత్ సరఫరాతో రోజు గడిచేది. 2014లో మా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించుకుంది. భారతదేశంలోని ప్రతి గ్రామానికి విద్యుత్ అందించాం. మేము 2.5 కోట్ల ఇళ్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. నవరాత్రులలోని 4వ రోజున మాతా త్రిపుర సుందరి భూమి అయిన బన్స్వరానికి వచ్చే అవకాశం లభించింది. అమ్మవారికి హృదయపూర్వకంగా నమస్కరిస్తున్నాను' అని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన-2025ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో జరిగే ఈ మెగా ఈవెంట్ సెప్టెంబర్ 25 నుండి 29 వరకు జరగనుంది. దీనిలో ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక, ఆవిష్కరణలు ప్రదర్శితం కానున్నాయి. అనంతరం ప్రధాని మోదీ రాజస్థాన్‌ను సందర్శించి, బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పీఎం కుసుమ్ లబ్ధిదారులతో కూడా ఆయన సంభాషించారు. రూ.42,000 కోట్ల విలువైన అణుశక్తి విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇది దేశంలోని భారీ అణు విద్యుత్ కేంద్రాలలో ఒకటిగా నలిచిపోనుంది.

# వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్!

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డిలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి



1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హౌరా, ఢిల్లీ-పుణే, ముంబయి-ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా-ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

# తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా?

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్‌ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు ఆధునిక వెర్షన్ మార్క్-2. వాస్తవానికి ఫైటర్ జెట్‌కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ-414 రకం ఇంజిన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్‌కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్-2000 ఫైటర్‌జెట్లను 200 తేజస్‌లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్‌తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్‌బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ



స్పందించలేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై ట్రంప్ సర్కారు 25శాతం అదనపు టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్-1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్‌పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.

## నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల జైలుశిక్ష

**పారిస్:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల శిక్ష పడింది. పారిస్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ఆయనకు లక్ష యూరోల జరిమానా కూడా విధించారు. అక్రమ రీతిలో లిబియా నుంచి నిధులు తీసుకున్నట్లు సర్కోజీపై ఆరోపణలు ఉన్నాయి. నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టు తన తీర్పులో వెల్లడించింది. లిబియా నేత మొహమ్మద్ గడ్డాఫీ నుంచి



అక్రమంగా నిధులను సేకరించి 2007 దేశాధ్యక్ష ఎన్నికల్లో సర్కోజీ పోటీ చేసి గెలిచినట్లు ఆరోపణలు ఉన్నాయి. %2007 నుంచి 2012 వరకు ఫ్రాన్స్ అధ్యక్షుడిగా సర్కోజీ చేశారు. అయితే అనేక కేసుల్లో సర్కోజీని నిర్దోషిగా తేల్చింది కోర్టు. 2005 నుంచి 2007 మధ్య అవినీతికి పాల్పడిన కేసులో సర్కోజీపై నేరపూరిత కుట్ర అభియోగాలను మోపారు. సర్కోజీ వయసు 70 ఏళ్లు. పారిస్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఆయన అప్పీల్ చేసే అవకాశం ఉన్నది. తన వయసు దృష్ట్యా షరతులతో విడుదల చేసే అంశాన్ని ప్రస్తావించనున్నారు. ఫ్రాన్స్‌లో దేశాధ్యక్షుడికి శిక్ష పడడం ఇదే మొదటిసారి.

## ఆన్‌లైన్ స్టోర్ నుంచి ఫోన్ ఛార్జర్లు: పహల్గాం ఉగ్రవాదుల కొనుగోళ్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను వాడుకొని తమకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. తాజాగా ఉగ్రమూకకు సాయం చేసిన ఒక ఓవర్ గ్రౌండ్ వర్కర్ (ఓజీడబ్ల్యూ)ను దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. అతడి నుంచి కీలక సమాచారం బయటకు వచ్చింది. "ఆపరేషన్ మహాదేవ్ సమయంలో మూడు మొబైల్ ఛార్జర్లను ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి స్వాధీనం చేసుకొన్నాం. ఆ తర్వాత దర్యాప్తులో జరిగిన టెక్నికల్ వెరిఫికేషన్‌లో వీటిల్లో ఒక ఛార్జర్ ఓ ఫోన్‌తో పాటు వచ్చినట్లు గుర్తించాము" అని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. దీనిని ఓ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌పై కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. దీనిని స్థానికంగా ఉండే ఇక్బాల్ కంప్యూటర్స్‌కు చెందిన ముసాయిబ్ అహ్మద్ చోపాన్ అనే వ్యక్తి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత తాను దానిని ఎండీ యూసఫ్ కటారికి విక్రయించినట్లు ముసాయిబ్ అహ్మద్ అంగీకరించాడు. ఇక యూసఫ్‌ను దర్యాప్తు అధికారులు ఇంటరాగేషన్ చేయగా.. తానే డాచిగావ్ అడవుల్లో దాగిన ఉగ్రవాదులకు వాటిని అందజేసినట్లు అంగీకరించాడు. ఈ దాడి కేసులో ఉగ్రవాదులకు అవసరమైన వస్తువులు అందజేసినందుకు జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాకు చెందిన మహ్మద్ యూసఫ్ కటారి(26) అరెస్టు చేశారు.

## ఆ మూడు రాష్ట్రాలపై బీజేపీ నజర్




**ఇంటర్నెట్ డెస్క్:** త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్‌తోపాటు వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు పార్టీ తరపున భాజపా కీలక నియామకాలు చేపట్టింది. బిహార్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నియమించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలకు సహాయ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. సీఆర్ పాటిల్ ప్రస్తుతం భాజపా గుజరాత్ అధ్యక్షుడిగానూ ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను ఇన్‌ఛార్జిగా, త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుల్లో ఒకరైన బైజయంత్ పాండా తమిళనాడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. మురళీధర్ మొహెూల్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించారు. తమిళనాడులో అన్నాడీఎంకేతో భాజపా జట్టుకట్టిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

బిహార్‌లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నవంబర్ 22వ తేదీతో రాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో.. నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగొచ్చని అంచనా వేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. 2020లోనూ మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు.

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు



**ఇంటర్నెట్‌డెస్క్:** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది. 2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు, అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ట్రైబ్యునల్.. నెలకు రూ.3000 ఇవ్వాలని, అలాగే ముంబయిలోని వారి ఇంటిని ఖాళీ చేయాలని తీర్పునిచ్చింది. అయితే ముంబయి హైకోర్టు ఆ తీర్పును తోసిపుచ్చింది. 2007 చట్టం ప్రకారం ఆ కుమారుడు కూడా సీనియర్ సిటిజన్ కావడంతో అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇచ్చే న్యాయపరిధి దానికి లేదని పేర్కొంది. అయితే హైకోర్టు పరిగణనలోకి తీసుకున్న కారణం తప్పని సుప్రీం అభిప్రాయం వ్యక్తంచేసింది. ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది. నవంబర్ 30లోగా ఆ కుమారుడు ఇంటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చింది. గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం



హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు. దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు. 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని.. తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించామన్నారు. అప్పుడు 20శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్న ఆయన.. తొలి లక్ష్యాన్ని ఐదునెలల ముందుగానే సాధిస్తే.. రెండో లక్ష్యాన్ని ఆరేళ్ల ముందుగానే సాధించామన్నారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, విశాఖపట్నంలో టోక్యో ఎనర్జీ బిడ్‌లను ఉటంకిస్తూ.. భారత్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చులు ఎలా క్రమంగా తగ్గుతున్నాయో మంత్రి వివరించారు. ఇది పెరుగుతున్న పెట్టుబడిదారుల విశ్వాసమని.. సాంకేతిక పరిపక్వతకు సంకేతంగా పేర్కొన్నారు. ఇండియన్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్.. గ్రీన్ అమ్మోనియా టెండర్లను సైతం హెలెట్ చేశారు. సహజ వాయువు కంటే లాజిస్టికల్ ప్రయోజనాలను బట్టి గ్రీన్ అమ్మోనియాను ముఖ్యమైన ఎగుమతి అవకాశంగా మంత్రి అభివర్ణించారు. కేంద్ర మంత్రివర్గం జనవరి 4, 2023న రూ.19,744 కోట్ల వ్యయంతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ఆమోదించింది. 2030 నాటికి ఏటా ఐదు ఎంఎంటీ గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిలో భారత్‌ను ప్రపంచం కేంద్రంగా మార్చాలన్నది ఈ మిషన్ లక్ష్యం.



# రష్మికకు కొత్త సవాల్.. పోరాడాల్సిందే!

### ఆమె ముందుంది పెద్ద సవాల్...యాక్షన్ డైరెక్టర్

జర్మనీలో జన్మించిన వియత్నామీస్ మూలాలున్న యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ న్గుయెన్ ఆయన కుంగ్ ఫూ వారియర్ (2017) యాక్సిడెంట్ మ్యాన్: హిట్‌మ్యాన్ హాలిడే (2022) వంటి హాలీవుడ్ చిత్రాల నుంచి శివాయ్ (2016), సనక్ (2021) వంటి బాలీవుడ్ చిత్రాల దాకా పనిచేశాడు. ఇటీవల తెలుగు పౌరాణిక సైన్స్ ఫిక్షన్ కల్కి 2898 ఎడి కి పని చేయడం ద్వారా స్టంట్స్ కొరియోగ్రఫీలో అంతర్జాతీయ కెరీర్‌ను అందుకున్న టాప్ యాక్షన్ డైరెక్టర్‌గా నిలిచారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడాడు. "జర్మనీ లో డబ్ చేయబడిన భారతీయ చిత్రాలను చూస్తున్న టీనేజర్‌గా, అమితాబ్ బచ్చన్‌ను డైరెక్ట్ చేస్తానని ఎప్పుడూ ఊహించలేదు. ఆయన వయస్సు గురించి తొలుత నాకు ఆందోళన ఉండేది అయితే షూటింగ్ సమయంలో ఆయన తన వయస్సులో సగం మంది కంటే చురుకుగా కదిలారు" అంటూ ఆయన చెప్పాడు. " దేవుళ్ళు, అమరులు, దిగ్గజాలు, రోబోలు అంతరిక్ష నౌకలతో నా మొదటి పౌరాణిక సైన్స్ ఫిక్షన్ యాక్షన్ చిత్రం అది. సవాలుగాగానూ, అద్భుతంగా కూడా ఉంది, "అని ఆయన గుర్తుచేసుకున్నాడు. నాగ్ అశ్విన్ తో కలిసి పనిచేయడం గురించి మాట్లాడుతూ 'స్టోరీబోర్డులు లేదా రిఫరెన్స్‌లపై ఆధారపడకుండా నాగ్ తన టీమ్‌ని నడిపించే విధానం సూపర్. తక్కువ సూచనలతోనే అందరి దృష్టి తన వైపు మళ్ళించగలిగాడు. అది చాలా ఆకట్టుకుంది." అని చెప్పాడు ఆండీ.

తెలుగు సినిమాలో లాంగ్ తదుపరి అతి పెద్ద ప్రాజెక్ట్ మైసా ఇందులో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తోంది. అది కూడా తొలిసారిగా ఆమె ఒక యాక్షన్ క్వీన్‌గా మారనుంది. ఈ విషయంపై ఆండీ మాట్లాడుతూ "రష్మికతో అంతకు ముందుగానే పనిచేయాల్సి ఉండింది. ఆమెతో పనిచేయడం పట్ల నేను సంతోషంగా అంతకు మించి ఆసక్తిగా ఉన్నాను. రష్మిక చాలా చురుకైన యువతి.. అయితే నేను డైరెక్ట్ చేయబోయే పాత్ర కోసం తనను తాను మరింత సాన బెట్టుకోవాల్సిన అవసరం ఉంది. చాలా కఠినమైన శారీరక స్టంట్ శిక్షణ పొందవలసి ఉంటుంది, ఇది ఆమెకు పూర్తిగా కొత్త అనుభవం సరికొత్త సవాల్ కూడా "అని అంటున్నాడాయన.

ఆండీకి, ఫైట్ కొరియోగ్రఫీ అంటే శారీరక కదలికలు గురించి మాత్రమే కాదు %-% ఇది కథ చెప్పడం కూడా. 'కథకు ఉపయోగపడే విధంగా పాత్రను మరొక స్థాయికి తీసుకెళ్లే విధంగా యాక్షన్‌ను రూపొందించడాన్ని ఇష్టపడతాను. ఏ నైపుణ్యాలు అర్థవంతంగా ఉంటాయో, వారు ఎందుకు పోరాటంలోకి ప్రవేశిస్తారో వారి లక్ష్యం ఏమిటో తెలుసుకోవడం కోసం స్క్రిప్ట్ , పాత్రలను అధ్యయనం చేయడం చాలా ముఖ్యం" అని వివరించాడు. అతను యాక్షన్ ను కథనం నుంచివిడదీయలేని భాగంగా వర్ణించాడు. 'యాక్షన్ అనేది సంభాషణ కు మరొక రూపం అది ప్రతి ఇతర సన్నివేశంతో సంపూర్ణంగా మిళితం కావాలి. పోరాటం వెనుక ఉన్న భావోద్వేగం కొరియోగ్రఫీ లాగే ముఖ్యమైనది అంటున్న ఆయన 'హైదరాబాద్ భారతదేశంలో తన మొదటి గమ్యస్థానంగా తనపై శాశ్వత ముద్ర వేసిందనీ, ఇక్కడి వంటకాలు మరపురానివని చెప్పాడు, గోల్కొండ కోట యాక్షన్%-%సాహసం కోసం వేచి ఉన్న రెడీమేడ్ మూవీ సెట్ లాగా తనకు అనిపిస్తుంది.' అంటూ వర్ణించాడు.

# అరుదైన గౌరవం దక్కించుకున్న నేచురల్ బ్యూటీ



నేచురల్ బ్యూటీ సాయి పల్లవికి మరో అరుదైన గౌరవం దక్కింది. తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. తమిళనాడులోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ఈ అవార్డును 2021, 2022, 2023 సంవత్సారాలకు కలిపి మొత్తం 90 మందికి ఈ అవార్డులను ప్రకటించింది. ఇందులో 2021వ సంవత్సరానికి గాను సాయి పల్లవితో పాటు దర్శకుడు అండ్ నటుడు ఎస్‌జే సూర్య అవార్డును సొంతం చేసుకున్నారు. 2023వ సంవత్సరానికి గాను మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్.. అలాగే జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె ఏసుదాస్‌కు, ఎంఎస్ సుబ్బలక్ష్మికి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఇక వీరితో పాటుగా.. దర్శకుడు లింగుసామి, నటుడు విక్రమ్ ప్రభు, మణికందన్ వంటి ప్రముఖులు కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సాహిత్యం, సంగీతం, నాటకం, సినిమా వంటి వివిధ కళా రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. త్వరలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# 'థామ' నుంచి బిగ్ అప్డేట్..



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రజెంట్ భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలు అనౌన్స్ చేస్తుంది. ఈ హీరోయిన్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టులలో 'థామ' (హిందీ) ఒకటి.మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్.. 'ఒక ప్రేమకథ.. ఇంతకు ముందుకు చూసిన దానికంటే క్రూరంగా, ప్రాణాంతకంగా ఉంటుంది' అంటూ వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక దీపావళికి ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం నుంచి తాజాగా మరో అప్డేట్ వచ్చింది. 'థామ' సినిమా ట్రైలర్ సెప్టెంబర్ 26న రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా నుంచి వార్తలు వైరల్ అవుతున్నాయి. దీంతో.. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఈగర్‌గా వెయిటింగ్ అంటున్నారు నెటిజన్లు. కాగా.. 2018లో 'స్త్రీ' గా స్టార్ట్ అయిన ఈ హారర్ కామెడీ యూనివర్స్‌లో 2022లో భేడియా, 2024లో స్త్రీ-2, ఇప్పుడు నాల్గొవ భాగంగా 'థామ'గా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

# కెప్టెన్ రెస్ట్ బంగ్లాకు కలిసొస్తుందా?.. భారత్ 'ఫైనల్' ప్రత్యర్థి ఎవరో?

ఇంటర్నెట్ డెస్క్: వరుసగా రెండు రోజుల్లో రెండు మ్యాచులను ఆడాల్సిన పరిస్థితి బంగ్లాదేశ్‌కు ఎదురైంది. ఆసియా కప్ ఫైనల్‌కు చేరాలంటే ఇవాళ్టి మ్యాచ్‌లో కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. సూపర్ -4లో శ్రీలంకపై విజయం సాధించిన బంగ్లా.. భారత్ చేతిలో పరాజయం చవిచూసింది. ఇప్పుడు పాకిస్థాన్‌తో కీలక పోరుకు సిద్ధమైంది. మరోవైపు టీమ్‌ఇండియా చేతిలోనే ఓడిన పాక్‌కు ఇది అత్యంత ప్రతిష్ఠాత్మక మ్యాచ్. ఇప్పటికే ఆ జట్టుపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది. ఇప్పుడీ మ్యాచ్‌లో ఓడితే తమ ఫ్యాన్స్ నుంచే విమర్శలు తప్పవు.

**కెప్టెన్ల నుంచి..**

పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లకు సారథులే ఇబ్బందిగా మారారు. ఇద్దరూ మంచి ఫామ్‌లో లేరు. పాక్ సారథి సల్మాన్ అఘాతో పోలిస్తే బంగ్లా కెప్టెన్ లిటన్ దాస్ కాస్త ఫర్వాలేదు. అప్పుడైనా పరుగులు రాబట్టాడు. ఇప్పటి వరకు ఐదు మ్యాచుల్లో కేవలం 46 పరుగులను మాత్రమే చేశాడు. మరోవైపు లిటన్ దాస్ నాలుగు మ్యాచుల్లో 119 పరుగులు చేయగలిగాడు. భారత్‌తో గత మ్యాచ్‌కు లిటన్ దాస్ బెంచ్‌కే పరిమితమయ్యాడు.





తప్పకుండా పాక్‌తో మ్యాచ్‌లో ఆ విరామం కలిసి వస్తుందని ఆ జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తోంది. సూపర్ -4లో ఇప్పటికే శ్రీలంకను మట్టికరిపించిన బంగ్లా మరో అద్భుత విజయంతో ఫైనల్‌కు చేరుకోవాలని చూస్తోంది. టీమ్‌ఇండియాతో ముచ్చటగా మూడోసారి తలపడాలంటే పాక్‌కు ఈ మ్యాచ్ ఫలితం చాలా కీలకం. ఫైనల్‌కు ఎవరు వచ్చినా మేం సిద్ధమని వ్యాఖ్యానించిన పాక్ సారథి సల్మాన్ అఘా.. అలా జరగాలంటే తొలుత వారే టైటిల్ పోరుకు చేరాల్సి ఉంటుంది. ఇప్పుడీ మ్యాచ్‌లో ఓడిపోతే ఇంటిముఖం పట్టాల్సిందే.

**వీరి ఆటే కీలకం..**

పాకిస్థాన్ పేసర్లు షహీన్ షా అఫ్రిది, హారిస్ రవూఫ్ ఈ ఆసియా కప్‌లో పెద్దగా ప్రభావం చూపించలేదు. రవూఫ్ మూడు మ్యాచుల్లో ఆరు వికెట్లు తీయగా.. షహీన్ మాత్రం ఐదు మ్యాచుల్లో ఆరు వికెట్లే పడగొట్టాడు. యువ స్పిన్నర్ సయామ్ అయుబ్ కూడా ఆరే వికెట్లు తీశాడు. వీరందరితో పోలిస్తే బంగ్లాదేశ్ పేసర్ ముస్తఫిజుర్ 8 వికెట్లు తీసి అదరగొట్టాడు. దుబాయ్ వంటి పిచ్‌పై స్లో బంతులతో ప్రత్యర్థులను ఇరకాటంలో పెడతాడు. పాక్ బ్యాటర్లకు అతడిని ఎదుర్కోవడం సవాలే. రిషాద్ హుసేన్ కూడా మంచి ఫామ్‌లో ఉండటం బంగ్లాకు కలిసొచ్చే అంశమే. బ్యాటింగ్‌లో లిటన్ దాస్, సైఫ్ హసన్, తౌహిద్ హృదోయ్‌పైనే బంగ్లా ఎక్కువ ఆధారపడుతోంది. పాక్ నుంచి ఫర్హాన్, ఫకర్ జమాన్ ఆడితేనే ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురాగలరు. సైయామ్, సల్మాన్ అఘా నుంచి భారీ ఇన్నింగ్స్‌లే బాకీ ఉన్నాయి.

## గిల్ డిప్యూటీగా రవీంద్ర జడేజా.. విండీస్‌తో టెస్టు సిరీస్‌కు టీమ్‌ఇండియా ఇదే



ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సీజన్‌లో భారత్ తొలిసారి స్వదేశంలో టెస్టు సిరీస్ ఆడనుంది. వెస్టిండీస్‌తో అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 14 వరకు రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. ప్రస్తుతం టీమ్‌ఇండియా దుబాయ్ వేదికగా ఆసియా కప్‌లో తలపడుతోంది. అక్కడే భారత టెస్టు జట్టుసారథి శుభ్‌మన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ సమావేశం నిర్వహించారు. అనంతరం టీమ్‌ఇండియా స్క్వాడ్‌ను ప్రకటించారు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో గాయపడిన రిషభ్ పంత్‌కు బదులు ఎన్.జగదీశన్‌కు ఛాన్స్ వచ్చింది. అలాగే గిల్‌కు డిప్యూటీగా రవీంద్ర జడేజాను నియమించింది.

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో ఆడిన కరుణ్ నాయర్, శార్దూల్ ఠాకూర్‌ను సెలక్షన్ కమిటీ పక్కన పెట్టింది. ఆ పర్యటనలో వీరిద్దరి నుంచి చెప్పుకోదగ్గ ప్రదర్శన ఏదీ రాలేదు. కరుణ్ నాయర్ బదులు దేవదత్ పడిక్కల్ జట్టులోకి వచ్చాడు. దేశవాళీలో అదరగొట్టిన జగదీశన్‌కు ఛాన్స్ దక్కింది. రిషభ్ పంత్ లేకపోవడంతో ధ్రువ్ జురెల్‌కు బ్యాకప్ కీపర్ అయ్యాడు. భారత పేసర్ మహ్మద్ షమీ పునరాగమనంపై అగార్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇషాన్ కిషన్ భవితవ్యంపైనా స్పందించాడు. "నితీశ్ కుమార్ రెడ్డి గత సిరీస్‌లో చాలా అద్భుతంగా ఆడాడు. అతడికి మరిన్ని ఛాన్స్‌లు ఇస్తే మెరుగ్గా రాణించే అవకాశం ఉంది. అతడిపై భారీగానే అంచనాలు పెట్టుకున్నాం. ఇషాన్ కిషన్‌ను మేం భారత్ %w% తరఫున ఎంపిక చేసే సమయంలో ఫిట్‌గా లేడు. ఇప్పుడు ఓకే. అయితే, దేశవాళీలో మరిన్ని మ్యాచులు ఆడితే బాగుంటుందనే ఉద్దేశంతో తీసుకోలేదు. బుమ్రా వర్క్‌లోడ్‌పై ఫిజియోలతో చర్చించాం. ఏదైనా సరే జట్టే తొలి ప్రాధాన్యం. తప్పకుండా బుమ్రా అద్భుతంగా రాణిస్తాడనే నమ్మకం ఉంది. రెండు టెస్టులకూ అందుబాటులో ఉంటాడు. షమీ ఫిట్‌నెస్‌పై మాకు ఇంకా అప్‌డేట్ రాలేదు. భారత్ తరఫున మరింత క్రికెట్ ఆడే సత్తా అతడిలో ఉంది. కరుణ్ నాయర్ నుంచి మేం చాలా ఆశించాం. కానీ, అతడు అంచనాలను అందుకోలేకపోయాడు. పడిక్కల్ ఆస్ట్రేలియాలో బాగానే ఆడాడు. ధర్మశాలలో ఇంగ్లాండ్‌పై హాఫ్ సెంచరీ కొట్టాడు. తప్పకుండా అదే ఫామ్ కొనసాగిస్తాడని ఆశిస్తున్నాం" అని అగార్కర్ వెల్లడించాడు.

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్, జగదీశన్, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ వెస్టిండీస్: క్వెవ్లాన్ అండర్సన్, బ్రాండన్ కింగ్, అలిక్ అథనాజ్, తాగెనరైన్ చంద్రపాల్, జాన్ క్యాంప్‌బెల్, జస్టిన్ గ్రీవ్స్, రోస్టన్ ఛేజ్ (కెప్టెన్), టెవిన్ ఇమ్లాచ్, షై హోప్, షమార్ జోసెఫ్, అండర్సన్ ఫిలిప్, జైడెన్ సీలెస్, ఖారీ పియెర్రి,

# స్పోర్ట్స్

## కెప్టెన్‌గా రజత్ పాటిదార్.. వైస్ కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్



అక్టోబర్ 1 నుంచి నాగ్‌పూర్‌లో ప్రారంభమయ్యే ఇరానీ కప్ 2025 కోసం రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టును ఇవాళ (సెప్టెంబర్ 25) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా రజత్ పాటిదార్ ఎంపిక కాగా, అతనికి డిప్యూటీగా రుతురాజ్ గైక్వాడ్ నియమితుడయ్యాడు. ఈ జట్టులో అభిమన్యు ఈశ్వరన్, ఇషాన్ కిషన్, ఖలీల్ అహ్మద్, ఆకాశ్‌దీప్ లాంటి ప్రముఖ ఆటగాళ్లు ఉన్నారు. తొలుత ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా అనుకున్నారు. అయితే అతను రెడ్ బాల్ క్రికెట్ నుంచి తాత్కాలిక విరామం కోరడంతో ఎంపిక చేయలేదు. ఆసీస్-ఏతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ మధ్యలోనే (తొలి మ్యాచ్ తర్వాత) శ్రేయస్ వైదొలిగాడు.

రెస్ట్ ఆఫ్ ఇండియా వర్సెస్ విదర్భ

ఇరానీ కప్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు రంజీ ఛాంపియన్ విదర్భతో తలపడనుంది. గతేడాది ముంబై (అప్పటి రంజీ ఛాంపియన్) చేతిలో ఓటమి పాలైన రెస్ట్ ఆఫ్ ఇండియా, ఈసారి టైటిల్ సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది.

రెస్ట్ ఆఫ్ ఇండియా: రజత్ పాటిదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, ఆర్యన్ జుయల్ (వికెట్‌కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), యష్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్ (వికెట్‌కీపర్), తనుష్ కోటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాశ్‌దీప్, అన్షుల్ కంబోజ్, సరాన్ష్ జైన్

మూడో టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగనున్న విదర్భ

2017-18, 2018-19 సీజన్లలో ఇరానీ కప్ గెలిచిన విదర్భ జట్టు, మూడో టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగనుంది. ఈ జట్టుకు అక్షయ్ వాద్కర్ కెప్టెన్‌గా, గత రంజీ సీజన్‌లో 960 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన యశ్ రాథోడ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు.

విదర్భ: అక్షయ్ వాద్కర్ (కెప్టెన్ %d% వికెట్‌కీపర్), యశ్ రాథోడ్ (వైస్ కెప్టెన్), అథర్వ తైడే, అమన్ మొఖాడే, దానిష్ మాలేవార్, హర్ష్ దూబే, పార్థ్ రేఖడే, యశ్ ఠాకూర్, నచికేత్ భూతే, దర్శన్ నల్కండే, ఆదిత్య ఠాకరే, అక్షయ్ కర్నేవార్, యష్ కదమ్, శివమ్ దేశ్‌ముఖ్ (వికెట్‌కీపర్), ప్రఫుల్ హింగే, ధ్రువ్ షోరే

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.